






## చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో

# అంగన్వాడీల పాత్ర అమోఘం

- అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత ప్రభుత్వానిది
- అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



అల్లాదుర్గం మే 09 (ప్రజాజ్యోతి)‌:

అల్లాదుర్గం.. చిన్నారులు మరియు గర్భిణీల ఆరోగ్య సంరక్షణలో మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు అమోఘమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అల్లాదుర్గం ఐసిడిఎస్

4 లో..

## నిమ్జ్ అభివృద్ధి

# పనులలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

మౌలిక సదుపాయాలు, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని

అధికారులకు మరియు కాంట్రాక్టర్ కి ఆదేశాలు

నిమ్జ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

సంగారెడ్డి, మే 09:-జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్ ) పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మౌలిక వసతుల ఏర్పాట్లలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం కలెక్టర్ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ టీజీఐఐసీ...

3 లో..



## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

# ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

- రూ.3.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- గ్రామాల్లో పంచాయతీ భవనాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం

3 లో..

ప్రజా జ్యోతి రామాయంపేట మే 9ః

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శనివారం రామాయంపేట పట్టణం మరియు పరిసర గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభాలు, అలాగే కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు.పర్యటనలో భాగంగా ముందుగా శివాయపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సుతారిపల్లి గ్రామానికి చేరుకుని అక్కడ రూ.20 లక్షలతో నిర్మించిన..



# రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ డీస్పీ. వెంకట్ రెడ్డి




**కల్హే ర్. 9.మే. ప్రజా జ్యోతిః**
**రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు.**రైతులు ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకోవాలిసంగారెడ్డి జిల్లా ఎస్పీ పంకజ పరితోష్ ఆదేశాల మేరకు, డీస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కల్హేర్ మండలం లో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డిఎస్పీ కోరారు.కల్హేర్ మండలంలోని బాచేపలి ,మాసన్పల్లి గ్రామంలోని రైతులకు అవగాహన కల్పించారు.కల్హేర్ యస్ఐ రవి గౌడ్

## చాకరిమెట్ల దేవస్థానంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 09:** శివ్వంపేట మండలం చిన్న గొట్టుముక్కుల గ్రామ శివారులో గల చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్ర వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో కొలువైన శ్రీ సహస్ర ఆంజనేయ స్వామి వారికి విశేష అలంకరణ చేశారు.పూలు,పట్టు వస్త్రాలతో ఆంజనేయ స్వామి వారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.శ్రవణ నక్షత్రం పర్వదినం సందర్భంగా స్వామి వారికిపాయసం,తీర్థప్రసాదాలుసమర్పించి,నైవేద్యంసమర్పించారు .దేవస్థానం అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. దేవస్థానం వాతావరణం భక్తిపారవశ్యంతో మార్మోగింది.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

### -కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి ఒక్కరికి పూర్తి న్యాయం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 9 :**
తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అన్నారు.శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను తాజా మాజీ సర్పంచ్ పెద్దపట్లూరి లావణ్య మాధవరెడ్డి, తో కలిసి ఆవుల రాజిరెడ్డి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి, మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అనుతాయని ఆయన వివరించారు. ప్రస్తుత సర్పంచ్ హైమావతి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, నాయకత్వంలో గోమారం గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆవుల రాజిరెడ్డి, ఆశాభావం వ్యక్తం చేశారు.గోమారం గ్రామానికి 40 వరకు ఇందిరమ్మైన్లు మంజూరి అయిన విషయాన్ని ఆవుల రాజిరెడ్డి గుర్తు చేశారు.సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఒక్కరికి అందే విధంగా శాశక్తుల కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. యువ నాయకులైన నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి. మాధవరెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ హైమావతి ఆంజనేయులు,పార్టీ సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి.పులిమామిడి నవీన్ గుప్తా, బుర్ర మురళి గౌడ్,కమలాపూర్ సింగ్. కాముని శ్రీనివాస్ దొంతి రెడ్డి నరసింహారెడ్డి.. నాయకులు వేణుగోపాల్ రెడ్డి నాచారం నాగరాజు,సురేందర్,, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్,డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లక్కీ డిప్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 9:**
నారాయణఖేడ్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ బాలికల కలశాల విభాగంలో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన లక్కీ డిప్ కార్యక్రమం శనివారం పారదర్శకంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి సతీమణి అనుపమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ..నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నాణ్యమైన విద్యతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని అన్నారు.
అనంతరం లక్కీ డిప్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ అదృష్టవంతులైన విద్యార్థినుల పేర్లను స్వయంగా డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఇటీవల ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు, ఎస్ఎస్సీ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన చేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ మంజులను అనుపమా రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా ప్రమాణాలను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి పూర్తి న్యాయం

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 9:**
కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి పూర్తి న్యాయం జరుగుతుందని మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి అన్నారు.శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,ఆధ్వర్యంలో ఆవుల రాజిరెడ్డి శనివారం నాడు మండలంలో ప్రకటించారు.పలు గ్రామాల్లో ప్రకటించి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు ఆయన అడిగి తెలుసుకున్నారు.ఇందులో భాగంగా మండల కేంద్రమైన శివ్వంపేట లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళను ఆయన పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,తదితరులతో కలిసి లాంచనంగా గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా శివ్వంపేట లో జరిగిన పలు శుభకాక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.మండల పరిధిలోని కొంతంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను కూడా ఆవుల రాజిరెడ్డి,చేతుల మీదుగా గృహప్రవేశం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లూరి మాధవరెడ్డి,బుర్ర మురళి గౌడ్, రత్నాపూర్ సర్పంచ్ కండే గారి ఆంజనేయులు,అల్లం నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.పైడి శ్రీధర్ గుప్తా,సుధీర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, నాయకులు వారాల గణేష్,బిస్కుందు అంజయ్య,కుమ్మరి వీరస్వామి, ప్రహల్లాద చారి,తదితరులు ఉన్నారు.

# నిమ్జ్ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**మౌలిక సదుపాయాలు, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్ కి ఆదేశాలు**

**నిమ్జ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**

సంగారెడ్డి, మే 09:-జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్ ) పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మౌలిక వసతుల ఏర్పాట్లలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం కలెక్టర్ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వీరారెడ్డి తో కలిసి జహీరాబాద్ రెవెన్య డివిజనల్ అధికారి కార్యాలయంలో నిమ్జ్, పరిధిలోని భూముల అభివృద్ధి, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, స్వాధీనం చేసుకున్న భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు తదితర అంశాలపై టీజీఐఐసీ, నిమ్జ్, రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. సేకరించిన భూమిలో చుట్టు పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ వేయాలని సూచించారు.ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరారెడ్డి, జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి దేవూజ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 1వ వార్డు ప్రజల నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**-హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు**



**అందోలు,మే09, (ప్రజాజ్యోతి):**పంచాయతీ పరిధిలోని 1వ వార్డు ప్రజల నీటి సమస్యను సర్పంచ్ సునితా మహిపాల్ పరిష్కరించడంతో వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ వార్డు ఎస్సీ కాలనీలో ఇటీవల వేసిన బోరు బావిలో సర్పంచ్ సునితా మహిపాల్ శనివారం సింగిల్ ఫేజ్ మోటారును బిగింపజేసి ఉపసర్పంచ్ పెంటయ్య, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునితా మహిపాల్ మాట్లాడుతూ.. వార్డులో నీటి ఎద్దడి అధికంగా ఉందని వార్డు సభ్యులు తనను కోరగా ఇటీవల వార్డులో 300ఫీట్ల లోతు బోరు భావి తవ్వించామని, నీరు పుష్కలంగా రావడంతో ఈరోజు అందులో మోటారు బిగించడం జరిగింది అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు కవితా ప్రభు, దేవునూరి లక్ష్మీ సదానందం, వని మోహన్ నాయకులు రమేష్ గౌడ్, సత్తయ్య, ఏసు, దుర్గయ్య, బాల్ రాజ్, ఈశ్వర్, మణికంఠ, సుధాకర్ లు పాల్గొన్నారు.

# పేట మండలంలోఅభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**- రూ.3.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**- గ్రామాల్లో పంచాయతీ భవనాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం**





**ప్రజా జ్యోతి రామాయంపేట మే 9:**

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శనివారం రామాయంపేట పట్టణం మరియు పరిసర గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభాలు, అలాగే కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు.పర్యటనలో భాగంగా ముందుగా శివాయపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సుతారిపల్లి గ్రామానికి చేరుకుని అక్కడ రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి గ్రామ ప్రజలతో మాట్లాడారు. అదే గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.తర్వాత రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు నిర్వహించారు. మొత్తం రూ.3.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, మురుగు కాలువల నిర్మాణం వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి. రామాయంపేట పట్టణంలోని వివిధ వార్డులు మరియు ప్రాంతాల్లో ఈ పనులు



చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడు తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నా మని తెలిపారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- బీజేపీ నేత కోవూరి సంగమేశ్వర్ పిలుపు**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**



ఆదివారం భాగ్యనగరంలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను అశేష జనవాహినితో విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవూరి సంగమేశ్వర్ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.వరుసగా మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, హ్యాట్రిక్ విజయంతో దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన ఘనత నరేంద్ర మోడీదేనని ఆయన కొనియాడారు.దేశంలోని 21 రాష్ట్రాలలో బీజేపీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలను అధికారంలోకి తెచ్చి, అప్రతిహత విజయాలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని సంగమేశ్వర్ తెలిపారు.తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యంగా ప్రధాని మోడీ వస్తున్నారని, యావత్ తెలంగాణ సమాజం ఇప్పుడు మోడీ నాయకత్వం వైపే మొగ్గు చూపుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు."తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడమే మా సంకల్పం. ఆదివారం నాటి సభకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రధాని మోడీకి సంఘీభావం తెలపాలి."

# చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీల పాత్ర అమోఘం

- అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత ప్రభుత్వానిది
- అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**అల్లాదుర్గం మే 09 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. చిన్నారులు మరియు గర్భిణీల ఆరోగ్య సంరక్షణలో మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు అమోఘమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అల్లాదుర్గం ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లాదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట్, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సిబ్బందికి స్మార్ట్ ఫోన్లు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సర్వేలలో అంగన్వాడి కేంద్రాల సిబ్బంది భాగస్వాములవుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. క్షేత్రస్థాయిలో గర్భిణీలు ,బాలింతలు, చిన్నారుల కు సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. అంగన్వాడిల సేవలను మరింత పారదర్శకంగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే వారికి స్మార్ట్ ఫోన్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అల్లాదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల జాబితాను సిడిపిఓ ను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్న అంగన్వాడి సెంటర్లకు త్వరలో నిధులు మంజూరు చేయించి , సొంత భవనాలు నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. అలాగే అల్లాదుర్గం సబ్ డివిజన్ సంబంధించి వివిధ కార్యాలయాలు సొంత భవనాలు నిర్మాణానికి ప్రభుత్వానికి



ప్రతిపాదనలు పంపడం జరిగిందని , ఐసిడిఎస్, సిఐ, ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్, గురుకుల పాఠశాల, భవనాల నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నెలలోపు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని అంగన్వాడీ అధికారులకు తెలియజేశారు. అనంతరం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అంగన్వాడీలు ఎంతో కృషి చేస్తున్నారని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్వాడి సెంటర్ల పనితీరు బేస్ అని కొనియాడారు. సబ్ డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల సొంతభవనాలకు తనవంతు కృషి చేస్తాననీ,, సొంత భవనాలు లేని ఆయా గ్రామాలలో పంచాయతీ భవనాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిన్ రెడ్డి, ఆర్డీఓ రమాదేవి, శిశు సంక్షేమ శాఖ పిడి హేమ భార్గవి, సిడిపిఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, తదితరులున్నారు.




# గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి**

**వలిగొండ: మే 9 :** దేశంలో రాష్ట్రాలకు ప్రధాన సూత్రధారులుగా వ్యవహరించవలసిన గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా మారుతున్నారని వెంటనే గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం రోజున వలిగొండ మండలం నాగారం గ్రామంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకత్వ స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ గవర్నర్లు ప్రధానంగా ప్రతిపక్షాలు ఉన్నటువంటి ప్రభుత్వాలను వేధించడం సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడం రాష్ట్రాల హక్కులను తొక్కి పట్టేయడం ఈ రకంగా ప్రతిపక్ష ప్రభుత్వాలను వేధించడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని వారు అన్నారు. తమిళనాడు ప్రజలు మెజార్టీగా విజయ్ ప్రభుత్వానికి మద్దతి ఇచ్చి అట్టి పార్టీకి 100 సీట్ల పైన గెలిపిస్తే అక్కడ ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా గవర్నర్ బిజెపి కనుసన్నల్లోనే మెలుగుతూ ఆ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని బలనిరూపణ చేసుకోమని అనడం అనేది సరైంది కాదు బలనిరూపణ అనేది శాసనసభలో జరగాల్సిన విషయం తప్ప గవర్నర్ రాజభవనంలో జరిగే విషయం కాదు అని వారు అన్నారు. గవర్నర్ల వ్యవస్థ కేరళ వామపక్ష ప్రభుత్వం ఉన్నప్పుడు కావచ్చు ప్రస్తుత తమిళనాడు కావచ్చు గతంలో బెంగాల్ ఎక్కడైనా కూడా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ వ్యవహరించిన తీరు కావచ్చు ఈరకంగా గవర్నర్ల వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని ఆటంకంగా మారిందని అలాగే దీని వల్ల పెద్ద ఉపయోగం కూడా ఏమి లేదు కాబట్టి గవర్నర్ల వ్యవస్థలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



**అందోలు, మే09, (ప్రజాజ్యోతి):** జన్వాడ లోని కె కన్వెన్షన్ లో జరిగిన ఆదర్శ్ రెడ్డి అంకిత ల వివాహ వేడుకలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అందోలు - జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి కుమారుడు ఆదర్శ్ రెడ్డి-అంకిత ల వివాహ వేడుక శనివారం శంకర్ పల్లి జన్వాడలోని కె కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, పలువురు ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## 'జనాగ్రహ సభ' ను విజయవంతం చేద్దాం

**-భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్**



**అందోలు, మే09, (ప్రజాజ్యోతి):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న జనాగ్రహ సభను విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావాలని భారతీయ జనతా పార్టీ చౌటకూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధినాయకత్వం తలపెట్టిన 'జనాగ్రహ సభ' హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో నేడు సాయంత్రం నాలుగు గంటలకు జరగనుందని ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని, మూడవసారి ప్రధానిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మోడీ మన రాష్ట్రానికి వస్తున్నారని, తెలంగాణ గడ్డపై జాతిని ఉద్దేశించి మోడీ చేయనున్న ప్రసంగాన్ని కన్నులారా వీక్షించేందుకు పార్టీ కార్యకర్తలు, మోడీ అభిమానులు, పార్టీ సింపతైజర్లు వేలాదిగా తరలి రావాలని భారతీయ జనతా పార్టీ చౌటకూరు మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మీడియా ముఖంగా పిలుపునిచ్చారు.

## దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి: ఎమ్మార్పీఎస్

**రామన్నపేట, ఏప్రిల్ 9**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండలం సూరారం గ్రామంలో ఈనెల 7న కోట మైసమ్మ పండుగ సందర్భంగా దళితులు బోనం పెడుతుండగా బోనం పెట్టనీయకుండా అడ్డుకొని బోనం పగలగొట్టి మీరు ముందు పెడతారా బోనాలని దళితులనే కారణం చేత అడ్డుకొని వారిని తల పగలగొట్టి, చంపడానికి ప్రయత్నం చేయడం జరిగింది . ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మార్పీఎస్ బృందం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బరామకృష్ణ మాదిగ సూరారం విలేజ్ కి వెళ్లి గ్రామంలోని వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్లి బాధ్యులను అడిగి సంఘటన ఎలా జరిగిందని తెలుసుకొని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా అంటరానితనం , వివక్షత, కులం పేరుతో అవమానాలు చేస్తున్నారు. కొడుతున్నారు. చంపడానికి ప్రయత్నం చేస్తున్నారు . కావున అలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా వారిని కఠినంగా శిక్షించి రిమాండ్ కు పంపాలని పోలీసులతో మాట్లాడారు. రిమాండ్ కు పంపనీ ఎడల జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసనల దీక్షలో చేపడుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శివగాళ్ళ మల్లన్న, ఎమ్మార్పీ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, మారయ్య, కోట రమేష్, చిరుమర్తి సైదులు, చిరుమర్తి ఉపేందర్, వెంకటేష్, నరసింహ, బందెల సైదులు, బందెల నర్సింహా, బందెల మహేష్, బందెల బిక్షం, బందెల రమణ, బందెల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# టిప్పు సుల్తాన్ మైసూర్ పులి బ్రిటిష్ వారికి వెన్నులో వణుకు పుట్టించిన

**-- శక్తివంతుడు దేశభక్తుడు- మిస్సైల్ పితామహుడు టిప్పులి సుల్తాన్. ఆనాటి మిస్సైల్ రూపురేఖలను రూపొందించిన శాస్త్రవేత్త టిప్పు సుల్తాన్**

**- బ్రిటిష్ వారి వెన్నుల వణుకు పుట్టించి కలలో కూడా టిప్పు అంటే వణుకు కలిగించే ధైర్యంతుడు పులి**



**కల్వ్ ర్. 9.మే. ప్రజా జ్యోతి :** శక్తివంతమైన మ రాజు, సైనిక నాయకుడు, మరియు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి తీవ్రమైన ప్రతిఘటన చేసిన పాలకుడు. ఆయన 1750లో దేవనహల్లిలో జన్మించి, 1799లో శ్రీరంగపట్నంలో మరణించారు; ఆయనను "మైసూర పులి" అని కూడా పిలుస్తారు .

**జీవిత చరిత్ర** :టిప్పు సుల్తాన్, హైదర్ అలీ మరియు ఫాతిమా ఫఖ్రున్నిసా దంపతులకు పుట్టారు. చిన్న వయసులోనే ఆయనకు సైనిక, రాజకీయ విద్య ఇచ్చారు; 15--16 ఏళ్ల వయసులోనే యుద్ధాలలో పాల్గొన్నారు . 1782 నుంచి 1799 వరకు మైసూరు పాలనలో ఉన్న ఆయన, తన తండ్రి తర్వాత అధికారంలోకి వచ్చి ఆంగ్లో–మైసూరు యుద్ధాలలో ప్రధాన నాయకుడయ్యారు .భారతదేశానికి సేవలుటిప్పు సుల్తాన్ పరిపాలనలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేశారు. ఆయన కొత్త నాణేల వ్యవస్థ, కొత్త క్యాలెండర్, భూవసూలు విధానం ప్రవేశపెట్టారు; మైసూరు సిల్క్ పరిశ్రమ ఎదుగుదలకు పునాది వేశారు . ఆయన రాకెట్ యుద్ధ సాంకేతికతను బలపరిచి, సైన్యాన్ని యూరోపియన్ శైలిలో పునర్వ్యవస్థీకరించారు. రోడ్లు, ప్రజా భవనాలు, పోర్టులు, కృష్ణరాజసాగర డ్యామ్ పనులకు సంబంధించిన ప్రాథమిక కృషి కూడా ఆయన పాలనలో జరిగింది.బ్రిటిష్‌తో పోరాడిన కారణంటిప్పు సుల్తాన్‌కు బ్రిటిష్‌తో యుద్ధం చేయడం అవసరం అయ్యింది, ఎందుకంటే బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ దక్షిణ భారతంలో తన అధికారం పెంచుకుంటూ మైసూరు స్వాతంత్ర్యాన్ని ప్రమాదంలోకి నెట్టింది . ఆయన బ్రిటిష్ ఆధిపత్యాన్ని అంగీకరించలేదు; మైసూరు రాజ్యం స్వతంత్రంగా ఉండాలని, ఆర్థికంగా బలంగా మారాలని కోరుకున్నారు . ఫ్రెంచ్‌తో ఆయనకు ఉన్న సంబంధాలు కూడా బ్రిటిష్‌కు అనుమానాస్పదంగా కనిపించాయి, అందువల్ల బ్రిటిష్ ఆయనను ప్రధాన శత్రువుగా చూశారు.

**నిజాం, మరాఠాలు సహకరించని కారణం:**నిజాం మరియు మరాఠాలు టిప్పును పూర్తిగా సహకరించకపోవడానికి ప్రధాన కారణం వారి స్వంత రాజకీయ ప్రయోజనాలు, భూవివాదాలు, మరియు ప్రాంతీయ శక్తి సమీకరణాలు . టిప్పు మైసూరు విస్తరణ విధానం వాళ్లకు కూడా ముప్పుగా కనిపించింది; అందుకే వారు ఆయనను మిత్రుడిగా కాకుండా ప్రత్యర్థిగా చూశారు . 1790--92 మరియు 1799 కాలాల్లో బ్రిటిష్‌తో కలిసి పనిచేయడం ద్వారా తక్షణ లాభాలు, భూభాగాలు, లేదా రక్షణ పొందొచ్చని వారు భావించారు .. అందుకే వారు టిప్పుతో కాకుండా బ్రిటిష్‌తో చేతులు కలిపారు .సరళ కారణాలుటిప్పు సుల్తాన్ శక్తివంతంగా ఎదగడం వాళ్లకు భయం కలిగించింది .బ్రిటిష్‌తో ఒప్పందాలు లేదా సైనిక మద్దతు ద్వారా లాభం పొందాలని చూశారు.

**ప్రాంతీయ శత్రుత్వాలు:**భూవివాదాలు, మరియు అధికార పోటీలు ఉన్నాయి .స్వాతంత్ర్య పోరాటం కంటే, తమ రాజ్యాల రక్షణనే ఎక్కువగా చూశారు.

**సంక్షిప్తంగా** :టిప్పు సుల్తాన్ భారతదేశంలో బ్రిటిష్ విస్తరణకు గట్టిగా ఎదురు నిలిచిన పాలకుడు; ఆయన పరిపాలన, సైనిక సాంకేతికత, పరిశ్రమల అభివృద్ధి ద్వారా ముఖ్యమైన ముద్ర వేశారు. కానీ ఆయనను నిజాం, మరాఠాలు మద్దతు ఇవ్వకపోవడానికి రాజ్య ప్రయోజనాలు, భయాలు, మరియు బ్రిటిష్‌తో తాత్కాలిక రాజకీయ సమీకరణాలే ప్రధాన కారణాలు .టిప్పు సుల్తాన్ భారతదేశంలో బ్రిటిష్ వారితో పోరాడడానికి ప్రధాన కారణాలు అతని స్వాతంత్ర్య ఆకాంక్ష, భూ రాజకీయ విస్తరణ మరియు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకత.

**ప్రధాన కారణాలు** :బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ మైసూరు రాజ్యంపై ఆక్రమణ ప్రయత్నాలు, ముఖ్యంగా మొదటి (1767–1769), రెండవ (1780–1784), మూడవ (1790–1792) మరియు నాలుగవ ఆంగ్లో–మైసూర్ యుద్ధాలలో టిప్పు తండ్రి హైదర్ అలీ సాధించిన విజయాల తర్వాత కూడా బ్రిటిష్ వారు విస్తరించాలని చూసినది. ట్రావన్‌కోర్ (త్రావణ్కూర్) మీద టిప్పు దాడి (1789) తర్వాత బ్రిటిష్ మిత్రరాజ్యాలను రక్షించుకోవడానికి మూడవ యుద్ధం ప్రారంభమైంది; ఇది టిప్పు స్వరాజ్యాన్ని కాపాడుకోవడానికి ప్రేరేపించింది. మరాఠాలు, హైదరాబాద్ నిజాం వంటి శక్తులతో బ్రిటిష్ సంధి చేసుకుని టిప్పును దాటడం, ఫ్రెంచ్



సాయంతో బ్రిటిష్ వారిని ఎదిరించడం. సుల్తాను ఓడించడానికి అనుసరించిన కుట్ర. **ఫలితాలు** :చివరికి 1799లో నాలుగవ యుద్ధంలో శ్రీరంగపట్నంలో టిప్పు మరణించాడు, బ్రిటిష్ వారు మైసూరును ఆక్రమించారు. టిప్పు రాకెట్ ఆయుధాలు, సైనిక వ్యూహాలతో భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా పేరుపొందాడు. **టిప్పు సుల్తాన్‌ను** " మిసైల్ పితామహుడు"గా పిలుస్తారు, ఎందుకంటే అతను రాకెట్ సాంకేతికతను మైసూరు యుద్ధాల్లో వాడి బ్రిటిష్‌లతో పోరాడాడు.

భారతదేశంలో హిందూ–ముస్లిం సాయుధ సహకారానికి ప్రసిద్ధి చెందిన పటిమ (పది పట్టణాలు) గురించి మీ ప్రశ్నలో ప్రస్తావించారు, అది టిప్పు బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సైనిక వ్యూహం.

**టిప్పు సుల్తాన్‌లో పరిచయం** :టిప్పు సుల్తాన్ (1750–1799) మైసూరు రాజ్యానికి పాలకుడు, హైదర్ అలీ కుమారుడు. "మైసూరు పులి" అని పిలవబడే అతను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకు వ్యతిరేకంగా నాలుగు ఆంగ్లో–మైసూరు యుద్ధాల్లో పోరాడి 1799లో శ్రీరంగపట్టణం యుద్ధంలో మరణించాడు.మిసైల్ పితామహుడు.టిప్పు తన సైన్యంలో లోహాలతో తయారు చేసిన మొదటి రాకెట్ ఆయుధాలను (కొంఅంగ్రీ రాకెట్స్ ) ఉపయోగించాడు. ఇవి 2–3 కి.మీ. పరిధిలో ప్రయోగించగలిగి బ్రిటిష్ సైన్యాన్ని భయపెట్టాయి, ఆధునిక రాకెట్ యుద్ధ సాంకేతికతకు

**మూలం:** హిందూ–ముస్లిం సహకారంపండిత్ పూర్ణతో కలిసి పోరాడిన పటిమలు టిప్పు వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన 12 పట్టణాల సైనిక ముద్రలు. హైదరాబాద్ నిజాం, మరాఠాలు, హిందూ పట్టాభిమానులతో కలిసి బ్రిటిష్‌లను ఎదిరించాడు. కోటె ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయానికి మైసూరు సుల్తానుల అనుబంధం ఉండటం వల్ల హిందూ–ముస్లిం ఐక్యతకు చిహ్నం.బ్రిటిష్ కిటికి కుటుంబంబ్రిటిష్ కుటుంబాన్ని సర్వం ధారాస్థలం (ధ్వంసం) చేసినట్లు చరిత్రలో కొన్ని వాదనలు ఉన్నాయి. 1799 యుద్ధంలో టిప్పును ఓడించి మైసూరు రాజ్యాన్ని కబ్జా చేసి, అతని సంపదను లండన్‌లోని పొవిస్ కాసిల్‌లో దాచారు. ఇప్పటికీ అతను స్వాతంత్ర్య సమరయోధుడిగా, వివాదాస్పద నాయకుడిగా గుర్తింపబడ్డాడు.టిప్పు సుల్తాన్ హిందూ–ముస్లిం సంబంధాల్లో వివాదాస్పద వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు.? అతని పరిపాలనలో హిందూ దేవాలయాలకు గ్రాంట్లు ఇచ్చి, హిందూ అధికారులను ప్రముఖ స్థానాల్లో నియమించడం జరిగింది, అయితే మలబార్, కొడగు ప్రాంతాల్లో మతమార్పిడులు, హిందువులపై దాడులు జరిగాయని విమర్శలు ఉన్నాయి.

**సానుకూల అంశాలు** :టిప్పు తన రాజ్యంలో హిందూ–ముస్లిం ఐక్యతను ప్రోత్సహించి, బెంగళూరులోని కోటె ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయానికి మద్దతు ఇచ్చాడు, ఇది రెండు సముదాయాలను ఆకర్షిస్తుంది. హైదర్ అలీ వారసుడిగా అతను మత సామరస్యాన్ని కొంతమేర పాటించి, బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా హిందూ రాజులతో (మరాఠాలు, నిజాం) సంధులు కుదుర్చుకున్నాడు.

**విమర్శలు** :కేరళలో మలబార్ దాడుల్లో హిందువుల భూములను కబ్జా చేసి, మతమార్పిడులు బలవంతం చేసినట్లు చరిత్రలో రికార్డులు ఉన్నాయి; కొన్ని లేఖల్లో కలికట్ హిందువులను ఇస్లాం మార్చినట్లు పేర్కొన్నాడు. కొడగు, రాయచూర్ ప్రాంతాల్లో 40,000 మంది ముస్లిం ఏతరులపై కఠోర చర్యలు తీసుకున్నాడని వాదనలు ఉన్నాయి.చరిత్రకారుల అభిప్రాయాలుఆధునిక చరిత్రకారులు టిప్పును బ్రిటిష్ వ్యతిరేక స్వాతంత్ర్య సమరయోధుడిగా, సమర్థ పరిపాలకుడిగా చూస్తూ, మతమార్పిడులను తిరుగుబాటు శిక్షలుగా వర్గీకరిస్తారు, అయితే విమర్శకులు అతని చర్యలను మతపరమైనవిగా చూస్తారు. ఈ విషయం రాజకీయ వివాదాలకు కారణమవుతోంది.?టిప్పు సుల్తాన్ తన పరిపాలనలో అనేక హిందూ ఆలయాలకు దానధర్మాలు చేశాడు, ఇది అతని మత సామరస్య విధానానికి ఒక అంశంగా చెప్పబడుతుంది. శ్రీరంగపట్టణం శ్రీ రంగనాథస్వామి ఆలయం, నంజనగూడు నంజుండేశ్వర టెంపుల్ , శృంగేరి మఠం, కల్లాళ లక్ష్మీకాంత దేవాలయం, మేలుకోటే నారాయణస్వామి మందిరం వంటి 150కి పైగా ఆలయాలకు





ఖˇా వ౦౦ ల౦ , డబ్బులు ఇవ్వడం జరిగింది.ప్రధాన దానాలుశ్రీరంగపట్టణం: రంగనాథస్వామి ఆలయానికి భూదానాలు, గ్రాంట్లు అందించాడు.నంజనగూడు: 'హకీం నంజుండ' అనే లింగాన్ని ప్రదానం చేశాడు.బెంగళూరు: కోటె ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయానికి మద్దతు, ఇది హిందూ–ముస్లిం భక్తులను ఆకర్షిస్తుంది.

**శృంగేరి మఠం: మరాఠా దాడుల నుంచి రక్షించి ధనసహాయం చేశాడు:**ఈ దానాలు టిప్పు హిందూ సముదాయంతో మంచి సంబంధాలు పెంపొందించుకోవడానికి చేసినవిగా చూడబడతాయి, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆలయ నాశనాలు కూడా జరిగాయని విమర్శలు ఉన్నాయి.టిప్పు సుల్తాన్ శృంగేరి శారదా పీఠానికి ముఖ్యమైన దానాలు చేసి, మఠాన్ని మరాఠా దాడుల నుంచి కాపాడాడు. మరాఠా సైన్యం శృంగేరి మీద దాడి చేసి మఠాన్ని దోచుకుని, పీఠాధిపతి వారికి అన్నపాన్న, వస్త్రాల కొరత ఏర్పడినప్పుడు టిప్పు సమాచారం తెలుసుకుని తక్షణమే సహాయం పంపాడు. **దానాల వివరాలు** :టిప్పు 1780ల మధ్యలో మరాఠా దాడి తర్వాత శృంగేరి పీఠాధిపతికి ఆహార పదార్థాలు, బట్టలు, ధన సహాయం అందజేశాడు. అదనంగా, మఠాన్ని మరింత దోచుకోవడానికి రావలసిన వారిని అడ్డుకోవడానికి సైన్యాన్ని కూడా పంపి రక్షణ కల్పించాడు. ఈ చర్యలు 1791–92 మరియు 1798 మధ్య శృంగేరి శంకరాచార్యులు, టిప్పు మధ్య లేఖా ఆదానప్రదానాల ద్వారా ధృవీకరించబడ్డాయి.చారిత్రక ప్రాముఖ్యతఈ సహాయం టిప్పు హిందూ మత నాయకులను, దేవాలయాలను గౌరవించినట్లు చూపిస్తుంది, హైదర్ అలీ వారసుడిగా మత సామరస్యాన్ని పాటించిన అంశంగా చర్చనీయం.

**శృంగేరి శారదా పీఠం ఆది** :శంకరాచార్యులు స్థాపించిన అద్వైత వేదాంత కేంద్రం, టిప్పు దానాలు దాని రక్షణకు ముఖ్యమైనవి.?టిప్పు సుల్తాన్‌కు శృంగేరి శారదా పీఠం పీఠాధిపతులు (అభిమానీయంగా శంకరాచార్యులు) రాసిన లేఖలు చరిత్రలో మత సామరస్యానికి చిహ్నంగా పరిగణించబడతాయి. ఈ లేఖలు 1791–1792 మరియు 1798 మధ్య కాలంలో రాసబడ్డాయి, టిప్పు దానాలకు కృతజ్ఞతలు, ఆశీర్వాదాలు, రాజ్య శాంతి కోరుకుని ఉన్నాయి.ప్రధాన లేఖల వివరాలు1791–92 లేఖలు: మరాఠా దాడి తర్వాత టిప్పు సహాయానికి ధన్యవాదాలు. **పీఠాధిపతి సామరతీర్థ స్వామి:** లేఖలో "మీ కృపతో మఠం రక్షించబడింది" అని పేర్కొన్నారు.1798 లేఖ: టిప్పు యుద్ధాల సమయంలో శాంతి, జయలాభాలు కోరుకుని రాసిన లేఖలో శంకరాచార్యులు " **ధర్మపాలకుడు" అని టిప్పును** స్తుతించారు.ఈ లేఖలు పర్షియన్, కన్నడ భాషల్లో రాసబడి, శృంగేరి మఠ గ్రంథాల్లో, చరిత్ర రికార్డుల్లో (శ్రీంగేరి సౌవేణిర్ ) సంరక్షించబడ్డాయి.చారిత్రక సందర్భంమరాఠాల దాడి తర్వాత టిప్పు ఆహారం, ధనం, సైనిక రక్షణ ఇచ్చిన సందర్భంలో ఈ లేఖలు రాయబడ్డాయి. ఇవి టిప్పు హిందూ మత నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నాడని, మత సహనాన్ని పాటించాడని చూపుతాయి.టిప్పు సుల్తాన్ చివరి రోజులు (1790–1799) బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటాలతో నిండినవి, ఇది భారత స్వాతంత్ర్య చరిత్రకు ముఖ్యమైన సేవగా పరిగణించబడుతుంది.చివరి రోజుల్లో సేవలునాలుగో ఆంగ్లో–మైసూర్ యుద్ధం (1799): ఫ్రెంచ్ సంధి కుదుర్చుకుని, రాకెట్ ఆయుధాలతో బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించాడు; శ్రీరంగపట్టణం యుద్ధంలో వీరమరణం పొందాడు.ఆధునికీకరణలు: ట్రేడింగ్ కంపెనీలు, సరిరాఖ్య, బ్యాంకింగ్ వ్యవస్థలు ప్రవేశపెట్టి దక్షిణ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాడు.మత సామరస్యం: శృంగేరి మఠానికి ధన సహాయం, ఆలయ దానాలు కొనసాగించి హిందూ–ముస్లిం ఐక్యతను ప్రోత్సహించాడు.గుర్తింపు లేకపోవడానికి కారణాలుటిప్పు వివాదాస్పద వ్యక్తిగా చిత్రీకరించబడ్డాడు---బ్రిటిష్ వ్యతిరేక స్వాతంత్ర్య సమరయోధుడు కానీ, మలబార్, కొడగులో మతమార్పిడులు, ఆలయ నాశనాలకు పాల్పడ్డాడని విమర్శలు ఉన్నాయి. బ్రిటిష్ చరిత్ర రచనలు అతని విలన్ ఇమేజ్‌ను ప్రచారం చేశాయి; ఆధునిక రాజకీయాల్లో కూడా హిందూ సంఘాలు, కొంటె పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయి.. ఈ వివాదాల వల్ల జాతీయ నాయకుడిగా పూర్తి గుర్తింపు రాకపోయింది..